
# సింగుబండ

చామర్తి ఆచార్య

"విన్నపాలు వినవలే వింత వింతలూ పన్నగపు దోమతెర పైకెత్తవేలయ్యా"

ఉదయాన్నే చలి. చీకటి ఏ మాత్రం సడలక ముందే లేచి చదవాలంటే ఎంత అసహ్యంగా వుంటుంది మీకు? కానీ ముసుగేసుకుని డాబామీద కూర్చుని, తూరుపు ఆకసం ఎర్రనయేదాక కునుకులు తీస్తూ చదివినట్లు కనిపిస్తే, అమ్మ మెచ్చి, పళ్ళు తోముకోకపోయినా 'తాగెయ్ ఫర్లేదు' అని కాఫీ తెచ్చిస్తే అంత కంటే ఏం కావాలి?



ఏ మాలోచిస్తున్నాను? అమ్మ వచ్చి మెచ్చుట మొకటా?

నాకు ఉదయాన్నే అమ్మ తెచ్చే కాఫీ- దూరాన గుడి మైక్ నుంచి వినపడే పాటలే. తెలతెలవారుతుంటే ఎక్కడినుంచో గాలి మోసుకొచ్చే పాటలు. నేను ఉదయాన్నే లేచి పుస్తకాలతో డాబా ఎక్కడానికి గల రెండో కారణం.

మొదటి కారణం మా వీధిలో నాలుగు వారాల క్రితం వేసిన చిన్న టెంట్. మా ఇంటికి దగ్గరలోనే కుంకుడు చెట్టు క్రిందన దారిని సగం మూసేస్తూ వుంటుంది ఆ టెంట్. ఓ తల్లీ కొడుకు. తల్లికి కనీసం యాభై ఏళ్ళుంటాయి.

ఆ కొడుకుకి పాతికుండవూ?

ఎంత నల్లగా వుంటాడు? బొగ్గులాగా! కానీ వాడిలో... ఏంటది? మీకు వాణ్ని చూస్తే తెలుస్తుంది. వాడిని చూసేక కళ్ళు తిప్పుకో బుద్ధి వేయదు. తిప్పుకున్నా మరొక్కసారి చూడాలన్పించి తీరుతుంది మీకు.

నాకూ అనిపించింది.

* * *

మొదటిసారి వాడిని ఓ సాయంత్రం కాలేజ్ నుంచి ఇంటికొస్తూ చూశాను. వాడు అప్పుడే వచ్చినట్టున్నాడు. తట్టి దించి, బిడిగాచుట్టిన తువ్వాలు నెత్తిమీదినుంచి తీసి, విప్పి దులిపి ఒళ్ళు విరుచుకుంటూ నా వైపు తిరిగేడు. నల్లని ముఖంలో మెరిసే కళ్ళు. వాడికన్నా నల్లగా కను బొమలూ మీసం. ఏం కనుబొమ లవి. ఉలితో నల్లరాతి మీద



## వలేరియా ఫ్రమ్ క్రొయేషియా

ఒంటిమీద నూలుపోగు వుంటే చాలు చిరాకు పడే ఈ సుందరి ముంబయ్ మల్టీనేషనల్ కంపెనీల అమ్మకాలకు గిరాకీ పెంచింది. క్రొయేషియాకు చెందిన ఈ సెక్సీబేబీ పేరు వలేరియా. అంతర్జాతీయ మోడల్స్‌ను తెచ్చి ఇండియాలో అమ్మకాలు పెంచాలనేది ముంబయ్‌లోని కంపెనీల అభిప్రాయం. ఇందులో భాగంగా లక్షలు వెచ్చించి తెచ్చిన ఈ సుందరికి కొన్ని ఆంక్షలు పెట్టారు కూడా. బాయ్‌ఫ్రెండ్స్‌తో తిరగకుండా వుండటం.. బట్టలు లేకుండా నటించడం. రెండో కండిషన్‌కు ఓకే అన్నా మొదటిదానికే ఇబ్బంది పడుతోంది ఈ బికినీ బాంబ్. ఒంటిమీద పది సెంటీమీటర్ల బట్టకప్పి పదికోట్ల వ్యాపారం చేసిన ఘనత వలేరియాదే.

చెక్కినట్టు. ఆ మీసం...

ఆ నవ్వు.. ఏంటా నవ్వు? చెప్పు తీసి కొడదామన్పించింది. నిజంగా అన్పించిందా? మరేం అనిపించింది.. రాత్రి కలలో మళ్ళీ నేను కాలేజ్ నుంచి వచ్చాను. మా గుమ్మం ముందు ఆగి చూశాను. ఆ నల్లోడు టెంట్ దగ్గర నిలబడి చూస్తున్నాడు. అదే నవ్వు, అదే చూపు. పుస్తకా లేమైనాయో తెలీదు. వాడి దగ్గరికి చరచరా నడిచి చాచి కొట్టేను. వాడి కళ్ళు మాత్రం ఇంకా గుచ్చు తూనే వున్నాయి. చేతులు చాచి పెనవేసుకు పోయేడు.

మరునాడు ఉదయాన్నే పుస్తకాలు తీసుకొని డాబా ఎక్కేను. 'ఏంటి ఇంత శ్రద్ధ' అని అమ్మ ఆశ్చర్యపడుతుందనుకున్నాను. కానీ ఆవిడకి ఈలోకంలో దేవుడు తప్ప పతిదేవుడు కూడా అక్కరలేదు. నాన్నకి ఆ 'బాసు మొగుడు' తప్ప తనో తండ్రి అన్న ధ్యాసే వుండదు. సర్లెండి, వాళ్ళ గొడవెందుకిపుడు మనకి?

ఇంకా చీకటి వీడలేదు. స్ట్రీట్ లైట్ వెలుగులో ఆ లైట్ కంటే వెలిగిపోతున్నట్టనిపించింది ఆ టెంట్. ఇంతకు మునుపెన్నడో ఫైనల్ ఎగ్జామ్స్‌లో ఇలానే డాబా మీదికెక్కి చదూదామని కూర్చుంటే బారెడు పొద్దెక్కేక గానీ మెలకువ రాలేదు. కానీ ఈరోజు నిదుర కాదు కదా, ఆవులింత కూడా రాలేదు.

'విన్నపాలు వినవలే- వింత వింతలూ'

మొదటిసారి విన్నానలా. నిరీక్షణ ఎంత అందమైనది?

ఇంకా కోళ్ళు ఉదయాన్నే కూస్తున్నాయి. వేళ ప్రకారం కాకమ్మలూ చిలుకక్కలూ ఎవరి పనులకి వాళ్ళు బయలుదేరుతున్నారు. సూరీడి రాకకి నింగితల్లీ మబ్బు భామలూ ఎర్రబడుతూనే వున్నారు. నేనే ఇవేవీ పట్టక ఇన్నాళ్ళూ ముసుగుతన్ని నిద్రపోతున్నాను. ఎండకీ వానకీ చికాకు పడ్డున్నాను.

ఇంతకీ నా సూరీడేడీ?

...వాడు సూరీడేంటి? కుంకుడు గింజకి మత్సరం పుట్టిస్తుంటే?

''సచ్చినోడా, లేరా... ఎలుగ్గొడ్లా ఏంటా నిద్ర? లేరా ఢంజికొడకా'' ముసల్దాని సంస్కృతానికి ఈలోకంలోకొచ్చి, మా డాబా మీద పడ్డాను.

కాస్సేపటికొచ్చేడు బయటికి... ఒళ్ళు విరుచుకుంటూ. వొంటిపై నిక్కరు తప్ప మరేమీ లేదు. ఏంటి వాడి మెరుపు? కనుబొమలే కాదు, శరీరంలో ప్రతిభాగమూ నల్లరాతి శిల్పమే.

అంతలోనే నెమ్మదిగా వెనక్కి తిరిగి నావైపు చూశాడు. 'నువ్వు నన్నే చూస్తున్నావని, నాకోసమే వున్నావని నాకు తెలుసులే' అన్నట్టుంది ఆ చూపు.

'ఏంటి నీకు తెలిసింది?' అన్నట్టుగా చూశాన్నేను. వాడిలో చిన్న పాటి కలవరమైనా లేదు. త్రిభంగిలో నిలబడి నడుంపైన చెయ్యేసుకుని, 'ఏంటి సంగతి?' అన్నట్లు కనుబొమలు చిట్లించేను. కాస్త దారితప్పిన మంచి కుర్రాళ్ళెవరైనా నావైపొస్తే ఈ దెబ్బకి తలొంచుకుపోతారు.

వీడు మంచోడు కాడు. మిన్నాగులాగా వాడి కనుబొమలు కాస్త పైకెగిసేయి. అంతకు మించి ఏమీ కాలేదు. అదే చూపు. అదే నవ్వు.

లీలగా నా కల మెదులుతోంది మనసులో. అనుకోకుండానే నా పెదాలపై కాస్త చిరునవ్వు చేరింది. వాడు గర్వంగా వెనక్కి తిరిగేడు.

వాడి గెలుపు. నాది ఓటమా? భృకుటి ముడిపడిందేమో. అలానే చూస్తో నిలుచుండి పోయా. నేనిలా వున్నానని కూడా వాడికి తెలుసేమో.

చెట్టుకొమ్మ వంచి ఓ పుల్ల విరిచి నోట పెట్టేడు. కుంకుడుపుల్లతో దంతధావనం... వాడి బొంద.

టెంట్‌లోకి తువ్వాలు చుట్టి బైటికొచ్చేడు- చేతిలో చేదతో. నాలుగడుగులేసి వీధి మలుపు తిరిగేడు. వాడు కనుమరుగయ్యాక అనిపించింది 'నేనేం చేస్తున్నాను?'

ఇంతవరకు కొత్తగా ఏమీ చేయలేదు. నాకు తెలుసు నేను అందగత్తెను. ఇప్పటివరకు నను వెనుదిరిగి చూడని మగాడే లేడు.

చూడలేదంటే వాడు మగాడే కాడు. కాని, ఇంతవరకు నా జోలికొచ్చిన మగాడూ లేడు.. నేనంతదాకా రానివ్వను.

ముఖ్యంగా నేనిలా వేచి కాచి చూచిన మగపురుగు వీడే. పోయి పోయి ఇంత నల్లోడి వెనకపడ్డానేంటి?

* * *

కాలేజ్ నుంచి వచ్చి ఇంట్లోకి పోబోతూ చూశా. వాడూ అప్పుడే వచ్చినట్లున్నాడు. దించిన తట్ట ఇంకా అక్కడే వుంది. రోడ్ ప్రక్కగా కూర్చొని గొయ్యి తవ్వుతున్నాడు. నేనొచ్చేనని వాడికి తెలిసే వుంటుంది.

ఇంట్లోకొచ్చి పుస్తకాలు పడేసి డాబా ఎక్కేను.

అచ్చులు తీసి బొమ్మలు చేస్తున్నాడు. తెచ్చిన సత్తు గిన్నెలు, రేకులు కరిగించి బొమ్మలు పోస్తున్నాడు. దుర్గాదేవి, రాధాకృష్ణులు, ఇంకా ఏవేవో.

చీకటి పడనిచ్చి పని కట్టేసి లేచేడు. నేరుగా నావైపే తిరిగి నిలబడ్డాడు. మసక చీకటిలో మెరిసే ఆ కళ్ళు.. ఆ కళ్ళు...

''ఒరే అయినాదా?'' తల్లి కేకకి వెనుదిరిగేడు. అక్కడే తువ్వాలు చుట్టి షరాయి, చొక్కా తీసేసి చేద పుచ్చుకుని బైలుదేరేడు- సిగ్గుమాలినోడు.

ఆరోజు నుంచి నాకు అంతా వాడి ధ్యాసే. బస డాబాపై. రెండు వారాల తర్వాత ఓ ఆదివారం తీరిగ్గా వాడినే గమనిస్తూ కూర్చున్నా. వాడు స్నానం చేసొస్తుంటే చూడటం అదే తొలిసారి.

నమ్మండి, నమ్మకపొండి. గిరజాల తడి జుట్టుతో నుదుట చిన్న బొట్టుతో, చెవిలో పువ్వుతో- మురళికి బదులు చేదపట్టుకుని, తువ్వాలు చుట్టుకొన్న మాధవుడల్లే నడిచొచ్చాడు. కళ్ళు తిప్పుకోలేకపోయాను.

టెంట్‌లోకి పోబోతూ నన్ను చూసి ఆగేడు. అలా చూస్తూ నిలబడిపోయేడు. కలసిన కళ్ళను కష్టంపైన విడదీసి, నిలువునా జార్చేడు. పెదాలను అదిమి, చుబుకాన్ని చిదిమి, కంఠం మీదుగా జార్చి, నిస్సిగ్గుగా గుండెలపైన ఆగేడు. కుర్రాళ్ళ ఈ చూపులు నాకు కొత్తేమీ కాదు. కానీ మరీ అలా సంకోచమే లేకుండా స్వీట్‌షాప్ అద్దాల్లోంచీ గులాబ్‌జామ్‌ని చూసే పిల్లాడిలాగా కళ్ళు అప్పగించి వాడలా చూస్తుంటే- చాలా నాళ్ళకి మోమాటమన్పించింది.

నడుమ్మీద చేతులుంచి, 'ఏంటి?' అన్నట్లు తలెగరేసేను.

అబ్బే- దున్నపోతు.

కానీ మనసులో ముచ్చటేసింది... వాడలా చూస్తుంటే. వాడి చూపు నుంచి తొలగకుండా నా పుస్తకంలోనుంచి ఓ కాగితాన్ని చించి, దానిమీద 'నీ పేరేంటి?' అని తాటికాయలంత అక్షరాల్తో రాసి, గుండెలకు అడ్డుగా వుంచాను.

మొదటిసారి వాడి ముఖంలో కలవరం చూశాను. నా కళ్ళలోకి కాసేపు చూసి, మళ్ళీ ఓ నవ్వు నవ్వేసి, లోనికెళ్ళేడు. బైటకొచ్చి చెబుతాడనుకున్నాను. బైటకైతే ఒచ్చేడు గానీ, నన్ను చూడకుండా రోడ్డెక్కి వెళ్ళిపోయాడు.

వెళ్ళినవాడు ఆ సాయంత్రం దాకా రాలేదు. మర్నాడూ రాలేదు.

* * *

ప్రతి ఉదయం, సాయంత్రం డాబాపై ఎదురు చూపులు నాకలవాటైపోయాయి. వాడంటే నాకిష్ట మనేది స్పష్టమైపోయింది.

రోజులాగానే ఆరోజు సాయంత్రం డాబామీద పరధ్యానంలో వున్నాను. టెంట్‌లోనుంచి ముసల్ది బైటకొచ్చింది. చేతిలో సత్తుగిన్నె. బైట నిలబడి అన్నివైపులా చూస్తూ, నన్ను చూసి, మా ఇంటిగుమ్మం ముందుకొచ్చి ఆగింది. వంగి వున్న నడుం పైకి లేపి ఏదో అంటోంది. నా వరకూ వినబడటం లేదు.

''వస్తున్నానుండు'' అని క్రిందికెళ్ళి తలుపుతీశా.

''అమ్మా! నా కొడుకూ నేనూ ఆ సెట్టుకింద ఉంటన్నాము. మరా ముదనట్టపోడికేటైనాదో రొండ్రోలు నుండి నా పాటికి నన్నొగ్గేసి ఎటో పోనాడు. ఇన్ని రోజులూ ఎట్టాగో లాగించినాను. ఇయాల తిండికేటి నేదు. కసింత అన్నం పెట్టమ్మ''

గొంతు మనిషిలాగనే బలహీనంగా వుంది. లోనికెళ్ళి మిగిలున్నవేవో తెచ్చి ముసలిదాని బొచ్చెలో వేశాను. దాని ముఖంలో కృతజ్ఞత కంటే సిగ్గూ, అవమానమే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

''శాన రోజులకి అడుక్కునే రోజులొచ్చినాయి నాకు. దైద్రపోడు ఎప్పుడొత్తాడో- అసలొత్తాడో రాడో'' నన్ను చూస్తూనే అన్నా, నాకు చెబుతున్నట్టుగా లేవు ఆ మాటలు. అయినా వాడు రాడేమో అన్న ఆలోచన నాకు నచ్చలేదు.

''ఎక్కడికి పోతాడులే.. వస్తాడు'' అని లోనికి పరిగెత్తాను.

నా పర్సులోనుంచి ఓ పదినోటు తీసికొచ్చి దానిచేతిలో పెట్టాను.

''రేపు మీవాడు రాకుంటే పనికొస్తాయి''

''ఆడు వొలిపొచ్చినెంట్నే మీ సొమ్ములు మీకిచ్చేతానమ్మ'' అని వెళ్ళిపోయింది.

* * *

మరునాడు వచ్చేడు వాడు. రోజులాగనే ఆ ఉదయమూ నేను పుస్తకాలతో డాబా పైకెక్కా. వ్యాపకం లేకపోవటంతో ఎప్పుడో కునుకు పట్టేసింది.

మళ్ళీ మెలకువ వచ్చేసరికి బాగా వెలుగొచ్చేసింది.

ముసల్దాని కేకలు వినిపిస్తున్నాయి. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటున్న దాన్ని అలానే నిలబడిపోయాను. క్రింద-

''ఒరె సచ్చినాడ! మళ్ళింగెందుకొచ్చేసేవూ? అక్కడే ఏ గుమ్మిలోనే పడి సావనేకపోనావు? అసల్నేనున్నానని నీకు గేపం ఉన్నదేంట్రా? దేన్ని తగులుకుపోనావురా దెయ్యపెదవా?'' అంటూ దండకం చదువుతోంది ముసల్ది. నిన్న నేనిచ్చిన తిండి బాగా పనిచేస్తున్నట్లుంది. వీధి మొత్తం దద్దరిల్లుతోంది దాని కేకలకి.

తల్లికి కాస్త దూరంలో నిలబడి వున్నాడు వాడు. తన తల్లి తిడుతోంది ఆ చెట్టునేమో అన్నట్లుగా అసలు ఖాతరు లేకుండా నిలబడి ఉన్నాడు వాడు. ఒళ్ళు విరుచుకోవడం వల్ల ఓణీ తప్పి బైటపడిన నా పొట్టమీద వుంది వాడి దృష్టి. చప్పున చేతులు దించేసేను.

తిట్టి, తిట్టి లోనికి పోతూ నన్ను చూసింది ''ఆయమ్మ దయవల్ల బతికేను. నేకుంటే ఈపాటికి పీనుగైపోదు యెదవా. ఆకరుకి అడుక్కునే గతి పట్టించేవు పాపిష్టెదవా'' అని లోనికెళ్ళింది.

తల్లిని వెళ్ళనిచ్చి, అంతదాక తన వెనుకన దాచిపెట్టిన పలక తీసి నాకు కనబడేలా ఎత్తిపట్టు

## సుందర జలపాతం

స్విట్జర్లాండ్‌కు సమీపంలో వున్న అద్భుత జలపాతమిది. సుమారు అరవై మీటర్ల ఎత్తున్న కొండలమీదునుంచి వాలుగా వయ్యారంగా నేలను తాకే ఈ జలపాతం దేశంలో చాలామందిని ఆకర్షిస్తోంది. సన్నటి ధారగా నిత్యం పారుతూ వున్న ఈ సుందర దృశ్యం వెండికొండ సిగకు మల్లెదండ వేసినట్టుంటుంది.





## వాటికన్ మ్యూజియం

**అ**త్యంత ప్రాచీన చరిత్ర కలిగిన రోమ్ స్సామ్రాజ్యంలో వెలిసిన వాటికన్ మ్యూజియానికి కూడా రెండొందల సంవత్సరాల వయసుంది. క్రైస్తవుల ప్రార్థనా నగరంగా చెప్పుకునే వాటికన్ సిటీలో ఈ మ్యూజియం సుమారు పధ్నాలుగు ఎకరాల్లో వుంది. ఇందులో పలు చారిత్రక ప్రాధాన్యత కలిగిన వస్తువులున్నాయి. గొప్ప కళాఖండాలు కలిగిన ఈ మ్యూజియాన్ని ఒక్కసారైనా చూసితీరాలనిపించేటంతగా వుంటుంది.

కున్నాడు. దానిపైన అష్ట వంకరలతో రాసి వుంది–

''సతి గాడు''

''ఏదయినా రాసి వుండాల– తల్రాత!'' అని చేస్తున్న పని ఆపాడు. లేచి సూటిగా నా కళ్ళలోకే చూస్తూ ''ఐనా నాను సదిమింది నా కోసరమేటి?'' అన్నాడు.

వాడిని దూరం నుంచి చూసే కలగన్నదాన్ని. ఇంత దగ్గరగా ఆ నల్లరాతి శిల్పాన్ని చూడటం... గుండె దడబట్టింది. వడివడిగా అడుగులేసి ఇంటికొచ్చేశా. అప్పుడు గమనించాను– నా చేతుల్లో రాధా కృష్ణుల బొమ్మ. అందులో కృష్ణుడు అల్యూమినియం రంగులో వుండటం నాకు నచ్చలేదు. వాడు చెట్టుకింద వుండటం నచ్చలేదు. వాడి ఏకవచన సంబోధన నచ్చలేదు. వాడు నాకోసమే చదివాననటం...

నా కళ్ళలోకే చూస్తూ... 'నీకోసరమే' అన్నట్టు...

* * *

ఉదయాన్నే లేచి తెమిలేను. రాధాకృష్ణుల బొమ్మ తీసుకొని కుంకుడు చెట్టుకేసి నడిచాను. వాడు ఆ వేళకి తట్టలో బొమ్మలు సర్దుకుంటు న్నాడు. నా చేతిలోని బొమ్మని అందిస్తూ చెప్పేను–

''సింగుమెట్టకి సాయంత్రం ఐదింటికి రా. బండదగ్గ రుండు''

ఎందుకు? ఏమిటి? వాడికి తెలుసు, నాకు తెలుసు.

మా కాలేజీ ఊరికి పన్నెండు కిలోమీటర్ల దూరంలో వుంటుంది. కాలేజీ మరో కిలోమీటర్ దూరాన ఉందనగా ఓ మలుపు దగ్గర ఉంటుంది సింగుమెట్ట. రోడ్డుకి కాస్త ఎడంగా. కనుచూపుమేర ప్రకృతి అంతా కనుల పండువగా వుంటుంది. గుట్ట మహా అయితే ఒక తాటి చెట్టు ఎత్తుకూడా వుండదు. గుట్టని ఆనుకుని ఓ పెద్ద బండ వుంటుంది. నల్లగా నా మసిబొగ్గుగాడి రంగులో వాడిలాగే నున్నగా, గంభీరంగా వుంటుంది. మామూలు రోజుల్లో అక్కడికి జనమెవరూ పోరు. వైశాఖ పున్నమి నాడు మాత్రం తీర్థప్రజ. కాలేజీకి వెళ్తూ బస్‌లోనుంచి చూస్తూ అక్కడికి వెళ్ళాలని చాలాసార్లు అనుకున్నా. కానీ కుదరలేదు.

కాలేజీ వదలక ముందే పర్మిషన్ తీసుకుని బయటపడ్డా. గేటు దాటి రోడ్డెక్కా. కిలోమీటరు నడక. రోడ్డుమీద పిట్టమనిషి లేరు. నెమ్మదిగా నడుచుకుంటూ బండని చేరేసరికి ఐదున్నర.

''సత్తీ'' అన్నా. బదులు లేదు. ''సత్తిగా'' అని శక్తి తీర అరిచా. ఊహు. బండ వెనుకకు వెళితే అక్కడున్నాడు బాసింపట్టు వేస్కుని. దూరంగా పడి వుంది తట్ట. బొమ్మలన్నీ చెల్లిపోయినట్లు న్నాయి. ఖాళీగా వుంది.

''ఎప్పుడొచ్చేవు?'' అన్నాను. బదులు లేదు. నావైపే చూస్తున్నాడు. ఇదే వేరేవడైనా అయితే లాగి కొట్టాలనిపించేది. నా కళ్ళలోకే చూస్తున్నాడు. ఎదురుగా కూర్చుని నేనూ వాడి కళ్ళలోకి చూడటం మొదలుపెట్టేను.

కాసేపటికి చూద్దును కదా– చీకటి పడి పోయింది. నిండుగా పూచిన చందమామ– వాడు– నేను. పక్కనే చల్లబడి నిద్దరోతున్న బండ.

లేచి నిలుచున్నా. చుట్టూ తిరిగా.

''ఓయ్! ఆ బండ పైకెక్కుతా. సాయం చెయ్''

లేచి వచ్చి ఎదురుగా నిలుచుని, నడుంకి కాస్త కిందుగా ఇరువైపులా చేతులేసి పైకి లేపేడు. నిటా రుగా నిలుచున్నవాడికి లంబంగా, బల్లపరుపుగా వాడిచేతుల్లో నేను. నా కాళ్ళు బండ శీర్షాన్ని తాకుతున్నాయి. పెదాలు వాడి పెదాల్ని తాకుతు న్నాయి. చిన్న చుంబనం.

బండ మీదికెక్కేను. వెన్నెల్లో బండ మెరిసి పోతోంది. వీడేడీ? బండ నలుపులో కలిసి పోయేడా?

క్రిందికి వంగి, ''ఏయ్ పైకిరా'' అన్నాను.

వచ్చేడు.

మళ్ళీ మామూలే. నాకేసే చూస్తూ నిలబడ్డాడు. దుర్మార్గుడు.

''నేనంటే నీకిష్టమేనా?'' పిచ్చి ప్రశ్న అడిగేను.

చిరునవ్వు జవాబు. ఎంత మోహనంగా వున్నాడు.

''ఎందుకలా చూడటం? నాలో ఏముంది?''

చిరునవ్వే. ఏముందో వాడికి తెలుసు. చాలాసేపు మౌనం.

''పద వెళదాం'' అని కదిలేను.

అప్పుడు కదిలేడు. వాడి కన్నుల్లో చిన్న కలవరం. రెండు చేతులూ చాచి, నా చెంపల కింద చేర్చి, దగ్గరకు లాక్కున్నాడు.

పెదవుల నిండా వాడి ఎంగిలి. ముఖమంతా వాడి ఊపిరి. వళ్ళంతా వాడి నలుపే. నేనంతా వాడే. ఎంతసేపు?

ఏమో– కళ్ళు తెరచీ కలగనటం ఇదే ప్రథమం.

నా ఉనికి నాకు తెలిసే సరికి బండపైన వెల్లకిలా పడుకొని ఉన్నాను. మొహమాటం లేకుండా చందమామ నాపైనే వున్నాడు నన్నే చూస్తూ. తారక్కలు చిటపటలాడిపోతున్నాయి. చంద్రుడు– వెన్నెల–బండ–నేను–ప్రకృతి– అంతా స్వచ్ఛంగా, నగ్నంగా.

ఎంతటి తృప్తి! స్వచ్ఛంగా నవ్వేను. వెన్నెలా నవ్వింది. వీడేడీ?

అదిగో– ప్రక్కనే కాస్త దూరంలో కూర్చొని నన్నే చూస్తున్నాడు.

లేచి బట్టలు కట్టుకుంటుంటే వాడలా చూడటం ఇబ్బందనిపించింది.

''ఏయ్! అటు తిరుగెహె'' అన్నా. బండోడు వినలే.

నేను పుస్తకాలు, వాడు తట్టా తీసుకొని రోడ్డెక్కాం. బస్సెక్కేం. నేను ఇంటికీ, వాడు టెంటుకీ.

రాత్రంతా కలగంటూనే వున్నాను.

ఉదయాన్నే లేచి డాబా ఎక్కేను. వీధిలో కుంకుడు చెట్టు బోసిగా వుంది. టెంట్ లేదు. నాకు కొంచెం దూరంలో వాడి తువ్వాలు ఉండచుట్టి పడివుంది. విప్పితే రాధాకృష్ణుల బొమ్మ, పగిలిన పలక. కిందినుంచి విసిరి వుంటాడు. పగిలిన ముక్కల్లో వాడి అక్షరాలు–

'నీకు నా కాడ ఏటుంది బొమలు తప్ప'

వాడి మొహం. వాడు నాకేమిచ్చేడో వాడికేం తెలుసు?

★